# అల్లరిలూర ఆనందం

శ్రీ వాడ్రేవు పాండురంగారావు

మా 'రాయమండ్రం' లో మా పాఠశాల వృద్ధ సరస్వతీనిలయాల్లో ఒకటైనప్పటికీ రౌడీస్కూల్ అనే పేరుని చాలఏండ్లుగా మహాభారంగా మోసుకు వస్తున్నది. అదిగాక అసలీ విద్యాసత్రం, ఈ మహానగరం (త్వరలోనే ఒక పుంజాడు సిటీబస్సులు రాబోతున్నవి లెండి!)లోనున్న ఎత్తుబడు లన్నిటిలోకీ సకల సౌకర్యములను అనుభవిస్తున్నది. రాజరాజనరేంద్రునినాటి పునాదులూ, తెల్లదొరలనాటి దొంగగోడలు, (ఎప్పుడు విరిగి మీదపడతాయో ఎవరికి తెలుసు?) *B. C.* నాటి బెంచీలు, క్లాసులుగా మార్చబడ్డ గుర్రాల శాలలూ, పవిత్ర గౌతమీ నదీతీరాన (ఈ మధ్యనే అక్కడకు ఇత్తడిచెంబులతో సంధ్యాయాత్రల్ని బహిష్కరించారు. మన ప్రభుత్వంచేసిన మంచి పనులలో ఇది ఒకటని నేను మాక్లాస్ డిబేటులో నొక్కి వక్కాణించాను.) హాయిగా చల్లని పిల్లవాయువులు ఇవన్నీ చూస్తే పూర్వకాలపుగురుకులాలు జ్ఞప్తికివస్తాయి. అసలు రవీంద్రనాథ టాగూరుగారు శాంతినికేతనాన్ని ఇటువంటి అనుకూలక్షేత్రాన్ని విడిచిపెట్టి అక్కడెందుకు పెట్టుకున్నారో నాకర్థం కావటం లేదు. మాస్కూలు విద్యార్థులు ఆ సంస్థనూ (తద్వారా మ్యునిసిపాలిటీని), అన్ని స్కూళ్ళకంటె మిన్నగా *Main gate* వద్దనుంచే వేరుశెనగ వగైరాల స్టాకిష్టు వెంకాయమ్మను పుణుకులు వగైరాల ఏజంటు సుబ్బయ్యని యింకా యింకా చాలామందిని అతిదయా ప్రేమవాత్సల్యాలతో పోషిస్తున్నారు! ఇంతెందుకు మాస్కూలువలన ఒక చిన్న పల్లెటూరు (పల్లెటూరేం ఖర్మం! ఈ మేజరు మునిసిపాలిటీ ఆదాయంలో ఐదో వంతు మాదేగా?) జీవిస్తూందీ అంటే ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదు. ఈ విధంగానైనా గాంధీగారిని, పెద్ద లనుసరించక పోయినా మావాళ్లు అనుసరించడం (వేరుశెనగపప్పులో మాత్రమే నయినా మానడం లేదు. కాని మా స్కూలువాళ్లు గర్వించదగ్గ విషయం ఏమిటంటే *S. S. L.C. Public* పరీక్షలలో *Town First* ఇంకో స్కూలువాళ్లకి దక్కనియ్యకపోవటం. దీనికి కారణం మేం గాంధీగారి సిద్ధాంతాలలో కొన్నిటినైనా, అందరికంటె మిన్నగా అనుసరించటమేనని చెప్పకొని, గర్వంగా మాకు ఆయన సిద్ధాంతములయందుగల గౌరవాన్ని ప్రకటిస్తుంటాం.

మేమింత నెమ్మదిగా నున్నా మాస్కూలికి 'రౌడీస్కూల్' అనే బిరుదు ఒక అదృష్టపు పుట్టుమచ్చలా వదలటంలేదు. అసలిదెల్లావచ్చిందంటే సుమారొకదశాబ్దం క్రితం ఒకస్కూల్ఫైనల్ విద్యార్థి ఆఖరుసారి నోమునోస్తూ పట్టుబడిపోయి, తెగించి ఆ గురువుని మా మేడమెట్లమీదనుండి దొర్లించేశాడట! ఇది నిజమో అబమో గాని అప్పటినుండి మాకు పరీక్షకి సెంటర్ ఇవ్వక మొన్నమొన్ననే తిరిగి ధర్మంచేసుకున్నారు. ఆ పేరు మావాళ్లు పోగొట్టుగోడానికిష్టపడక పోవడంవల్లనేమి, ఎల్లాగైతేనేమి, వంశపారంపర్యా వస్తూనేఉంది. ఇది మాస్కూలు పూర్వకథాసంగ్రహము.

మొన్న మొన్ననే మా ఊళ్లో ఉన్న, తప్పతప్ప మానగరంలో ఉన్న, రెండు, 'ఆడస్త్రీ'ల పాఠశాలల్లోను ఒకదానికి ఏదో 'పండుగ' జరిగింది. అపుడక్కడకు మొదటి తరగతే ఎక్కువ హాజరై ఆ సభ దిగ్విజయానికి శాయశక్తులా కృషి చేశారు. అపుడా పుణ్యఫలాన్నంతను మాస్కూలు విద్యార్థులపై వేసి యుద్ధానికి ప్రయత్నించారు. కాని మా వాళ్లు తెలివిగలవాళ్లవటంచేత ఎలాగో తప్పించుకుని బయటపడ్డారు. నాకు మనస్సు కష్టంవేసింది. అలాగే ఆరాత్రి ఆలోచిస్తూ ఇంటికి తిరిగి వెళుతుండగా మా మునిసిపల్ గుడ్డిదీపాల దేదీప్యమానమైన వెన్నెల వెలుగులో రెండు కళేబరాలు (సన్నగా ఆబోతులవలె ఉన్నాయి) ఏదో తిట్టుకుంటూ ఉమ్ములతో రోడ్డంతా పాడు చేస్తూండటం కనిపించింది. పరీక్షించి చూడగా మా నగరంలోనే ఉన్న మరియొక ఎత్తుబడిలో ఆయనొకటీచరనిన్నీ, ఆయన ప్రక్కనున్న వ్యక్తి (సుమారుగా ఆయనకు డబుల్ ఉంటుంది లెండి!) ఆయన భార్యఅనిన్నీ గుర్తుపట్టగలిగాను. కొంచెం దగ్గరగా వెళ్ళగా వారి చర్చనీయాంశం లేదా విమర్శనీయాంశమేమిటో నాకర్థమయిపోయింది. ఇంకేముంటుంది? నా సహాధ్యాయుల నడతగురించి, మా విద్యానిలయం మేనేజ్మెంటుగురించీ వారు దుమ్మెత్తిపోస్తున్నారు. నాకపుడు కోపం సముద్రపు కెరటాల్లాగా పొంగి వచ్చిందంటే నమ్మండి! కాని సమయానుకూలంగా రేట్లు మార్చబడును కాబట్టి (అసలు నిజమేమిటంటే ఆయన భార్యను చూసేటప్పటికి నాకు కలకత్తా కాళీకాలయములోని అంబ జ్ఞాపకం వచ్చింది, సుమండీ!) ఒకటినుండి పదివరకూ అంకెలు లెక్కపెట్టి గబగబా వారిని దాటిపోయాను.

* * * *

ఆవేళ శనివారం. సరిగ్గా ఆవేళ్కి పై సంఘటనజరిగి వారమైంది. మా నాటకానికి రిహార్సల్సు పూర్తిచేసుకొని బయటికొచ్చేసరికి మా పేపర్ మిల్లు 'సాయంత్రం నాలుగైనట్లుగా తెలియునది' అన్నటుగా ఒక్కసారి ఘర్జించింది. మేము స్థలం, కాలం మొదలే నిర్ణయంచేసుకున్నాం కాబట్టి గబగబ 'టాయిలెట్' అయి ప్రత్యేకంగా ఆవేళ అద్దెకు తీసుకొనవల (సొచ్చింది.) టిప్టాప్‌గా రంగస్థలం చేరుకున్నాం.

(49-పేజీ చూడండి)

# అల్లరిలో ఆనందం

(18-వ పేజీ తరువాయి)

ఓ పాఠకమహాశయా! మీరే గనక అప్పుడక్కడ ఉంటే ఏం చూచేవారో తెలుసా? మొదట ఇద్దరు కుర్రాళ్లు కొంచెము నాగరికమైన భాషలో గౌరవించుకోడం; ఇంతలో పెద్ద గుంపు చేరటం; ఆ గుంపులో ఒక స్థూలకాయుడు తనకేదో ఆదెబ్బలాట కారణం తెలిసినట్లు చిలవలు పలవలుగా కథ అల్లి, మా పాఠశాలని తిడుతూ లెక్చరివ్వడం, గుంపులో కొందరాయనకు తాళంవేయడం, ఆయోధులిద్దరూ తమని విడిపించడానికి వచ్చిన మరియిద్దరు కుర్రాళ్ళను విదిలించి పారవేయడం, ఇంతలోకే మా మెయిన్‌రోడ్ అతి విశాలం కావడంవల్ల ట్రాఫిక్ బంద్ అయిపోగా రెండు ఎర్రబుట్టలు రంగంలోనికి రావడం చూస్తారు. మీరు చూచిన ఆయిద్దరు యోధులెవరో తెలుసా? నేనూ? మావాడూ. ఇక మమ్మల్ని విడిపించడానికి వచ్చిన వాళ్లు మా వాళ్లే ఇక పోతే మామీద లేనిపోని నిందలువేసి, పబ్లిసిటీ డిపార్టుమెంటును గుత్తకు పుచ్చుకున్నది ఆరాత్రి నాకు కనపడిన 'గురువు' గారే! ఆ తరువాతేం జరిగిందంటే, మా నాటకం అంత్యదశలోనికి రావడం చూసి నేను కన్నుగీటాను. దానితో మావాడు అమాంతం నామీదపడి కౌగలించుకున్నాడు. అప్పుడు మేం నలుగురం కలిసి జట్టాపట్టాలు వేసుకుని సగర్వంగా ఆ మాష్టరుగారి కేసితిరిగి, దరహాసవదనారవిందులమై, నమస్కారపూర్వకంగా కొంచెం వంగి, నవ్వుతూ (గట్టిగా తిన్న దెబ్బలకు నవ్వు తెచ్చుకోవడం కష్టమైంది సుమండీ!) బైటకు నడిచాం. పాపం తెల్లబోయి నవ్వబోతున్న ఆ జనసమూహం తమకు తెలియకుండానే మాకు దారి ఇచ్చేశారు.

ఇంకా కొంతసేపటిదాకా మీ రక్కడనే ఉండినట్టయితే, సంభ్రమాశ్చర్యాల లోనుండి తెప్పరిల్లుకొని కాగితాలు పెన్సిల్‌ను జేబులో కుక్కుకుంటున్న పోలీసునీ, కత్తివాటుకుకూడ నెత్తురుచుక్కలేక యావత్తు జీవకళనూ కోల్పోయి బరువుగా నిట్టూర్పులు విడుస్తున్న ఒక అమాయకుడినీ చూడగలరు.

పాపం! మావాడు బయటికి వచ్చేస్తూ వాయించిన 'షాత్ ఆర్గన్' గీతికలు ఆయన గుండెల్లో కుంపట్లు పెట్టాయికామోసు! ★



వాయిదాల మీద సైకిళ్లు

రు. 1,86,00/- ల విలువగల సైకిళ్లు డిలివరీ అయినవి ఆఖరుదఫా, ఆశాభంగంపొందవద్దు.

ఈ అపూర్వ అవకాశాన్ని వినియోగించుకోనండి, మొదటి వాయిదాతో 25%. మిగిలినది 5 నెల సరి వాయిదాలలో చెల్లించవలెను.

హింద్ సైకిలు రు 145-0-0. ఇంగ్లీషు సైకిలు రు 180-0-0
ఫిలిప్సు రు 240-0-0. హెర్క్యులిస్ రు 230-0-0
బి యస్. ఎ. రు 255-0-0. ర్యాలి గ్రీన్ రు 350-0-0

షరతులప్రకారం వెంటనే డెలివరీ తీసికొనండి. మీ పూర్తి అడ్రెసు, మీ సమీపపు రైల్వే స్టేషన్ తెలుపుడు. సరి క్రొత్త వస్తువులు. డన్‌లప్ టైర్లు, ట్యూబులతో అసలైన క్రొత్త భాగములు గ్యారంటీ ఇవ్వబడినవి మీ ఆరరు వెంటనే పంపండి



MIDLAND TRADING CO., LTD.
P·BOX·16605·CALCUTTA - 4



గర్భామృతము
సమస్త గర్భాశయ రోగములకు అద్భుతముగా పనిచేయును
మోడల్ ఫార్మశీ, విజయవాడ.

# సాంకేతిక భాష

(27-వ పేజీ తరువాయి)

గొట్టు మొఖంతో జాగ్రత అని చెప్పి మరీపోయే వాణ్ణి. పరాయి వాడెవరన్నా వింటే ప్రమాదమేమోనని, అక్కడికీ, యితరులకు బోధపడకుండా 'అశ్వని ప్రక్కది జ్యేష్ఠ ప్రక్కన పెట్టానే, జాగ్రతగా నగల బడవే' అని కేకవేసిచచ్చాను కదండీ-యిన్ని ఏళ్లూ!" కొంటూ తన బాధనంతా వెళ్లపోసుఅన్నాడు.

పరామర్శకు వచ్చిన వారిలో ఒకడుగానే వచ్చిన ప్రక్కయింటి కాపు అందుకొని "అవధాన్లుగారూ, పోయిన వస్తువు ఎంత ఏడిస్తే మాత్రం తిరిగి వచ్చుద్దా! కాక పోయినా యింటో పెట్టింది యాడ బోద్ది? పొద్దత్తమానం యాధిలో నుల్చొని 'అచ్చని ప్రక్కది జ్యేట్ట ప్రక్క పెట్టానేవ్' అంటూ అరవటం ఎందుకంట? మీరట్టా నలుగురూ యినేలాగు వోరికి అర్థం కాని బాస మాట్లాడితే అందులో ఏదో కిటుకు వుండుద్దని ఎప్పుడికో తోసి వుంటుద్ది. ఆ అయ్యా యింత పనీ సల్లగా సేసేడు. మీ బాసే మీకొంప దీసింది." అని పైగుడ్డ దులుపుకొంటూ వెనక్కు మళ్ళి యింటికి పోయాడు. ★

Edited Printed&Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St Madras